


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక


PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 03-06-2026 | సంపుటి - 28 | సంచిక -08 | రూ : 4 | పేజీలు: 8


## తెలంగాణలో..

# నేడు.. రేపు భారీ వర్షాలు

- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు
- ఖమ్మం జిల్లాలో 7.9 సెం.మీ వర్షపాతం



హైదరాబాద్: రాష్ట్రంలో బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశాలున్నట్లు తరువాయి 2లో



# అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో

- రైతులను శ్రీమంతులుగా చేయాలన్నది సంకల్పం
- మహిళా శక్తికి పెద్దపీట
- వృద్ధుల సామాజిక భద్రతకు కఠిన చట్టం
- రికార్డు వేగంతో ఉద్యోగాల భర్తీ
- పేదల సొంతింటి కల సాకారం
- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో



## తెలంగాణను కాపాడుకునేందుకు

# పోరాడాలి

: కేటీఆర్

- బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అమరవీరులకు నివాళి అర్పించారు. పలువురు తెలంగాణ కళాకారులకు సన్మానం చేశారు. కేసీఆర్‌పై, తెలంగాణపై రూపొందించిన పలు పాటలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అబద్ధాలు, విష ప్రచారాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!

## కేంద్రం కీలక అడ్వైజరీ

- అంతర్జాతీయ ప్రయాణికుల కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మార్గదర్శకాలు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో అప్రమత్తత
- ఈ వైరస్‌కు టీకాలు లేకపోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన

2లో




## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

# ప్రధాని మోదీ, అమిత్ షాల శుభాకాంక్షలు




2లో

- పోరాట పటిమకు తెలంగాణ ప్రతీక అన్న మోదీ
- దేశ ప్రగతిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్న అమిత్ షా

# తెలుగు జాతి ఒక్కటే...

- రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలన్న చంద్రబాబు
- హైదరాబాద్, అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని ఆకాంక్ష
- రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపు

2లో



## బంగారం రీసైక్లింగ్

# ప్రధాని మోదీ పిలుపు





- ఇళ్లలో, ఆలయాల్లో ఉన్న బంగారాన్ని రీసైకిల్ చేయాలని ప్రధాని మోదీ పిలుపు
- బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం
- ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా
- దేశంలో 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయని అంచనా
- ప్రధాని పిలుపును స్వాగతించిన జ్యువెలరీ సంఘాలు, పరిశ్రమ వర్గాలు

2లో

## భారత్‌పై కరాచీ కుట్రలు

# దావూద్‌కు ఐఎస్ఐ అండ

- దావూద్ ఇబ్రహీంకు చెందిన భారీ టెర్రర్ మాడ్యూల్‌ను భగ్నం చేసిన ఢిల్లీ పోలీసులు
- నిందితుల విచారణలో దావూద్ కరాచీలోని క్లిఫ్టన్‌లోనే నివసిస్తున్నట్లు మరోసారి నిర్ధారణ
- ఈ ఉగ్రకుట్ర వెనుక పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి

2లో



- ఢిల్లీ, ముంబై నగరాల్లో దాడులు చేయడమే ఈ ముఠా ప్రధాన లక్ష్యమని తేలిన వైనం

## తెలంగాణలో న్యాయవాదుల రక్షణ చట్టం

# అమలు ప్రారంభం

- తెలంగాణలో అమల్లోకి వచ్చిన అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026
- మంగళవారం నుంచి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- వృత్తిపరమైన విధుల్లో న్యాయవాదులకు రక్షణ కల్పించడమే లక్ష్యం
- న్యాయవాది మొయిజుద్దీన్ హత్య జరిగిన కొద్ది రోజులకే చట్టం అమలు

2లో



# భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!: కేంద్రం కీలక అడ్వైజరీ

భారతదేశంలో ఇప్పటివరకు ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే, కొన్ని ఆఫ్రికా దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తి తీవ్రమవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రయాణికుల కోసం మార్గదర్శకాలను జారీ చేసింది. గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించిన వారు తమ ఆరోగ్యాన్ని స్వయంగా పర్యవేక్షించుకోవాలని సూచించింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినవారు స్వీయ నిర్బంధంలోకి వెళ్ళాలని సూచించింది. జ్వరం, తీవ్రమైన బలహీనత, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతునొప్పి, వాంతులు, విరేచనాలు, దద్దుర్లు లేదా కారణం లేకుండా రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరింది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడుకోవడంతోపాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని తెలిపింది. అధికారుల సాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 1075కు కాల్ చేయాలని సూచించింది. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్‌సీ), ఉగాండా, దక్షిణ సూడాన్‌లలో కొత్త రకం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) మే 17న దీనిని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది. ఈ ప్రత్యేక వైరస్‌కు ప్రస్తుతం ఆమోదిత టీకాలు లేదా నిర్దిష్ట చికిత్సలు అందుబాటులో లేకపోవడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన పెంచుతోంది.

**భారత్ తీసుకుంటున్న చర్యలు**

ఈ పరిస్థితుల దృష్ట్యా భారత ప్రభుత్వం పలు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సూడాన్‌లకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని పౌరులకు సూచించింది. విమానాశ్రయాలు, ఓడరేవుల్లో ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్‌ను కట్టుదిట్టం చేసింది. వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే ఎయిర్‌పోర్ట్ ఆరోగ్య అధికారులకు తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పరిస్థితిని సమీక్షించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి దేశంలో ఎలాంటి కేసులు లేనప్పటికీ, అంతర్జాతీయ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు ఆరోగ్య శాఖ వర్గాలు స్పష్టం

## తెలుగు జాతి ఒక్కటే: చంద్రబాబు

అమరావతి : తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అభివృద్ధిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతూ ముందుకు దూసుకుపోవాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో తెలుగు వారు మరెన్నో విజయాలను సాధించాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాలు ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని తన సందేశంలో పేర్కొన్నారు. ప్రతి తెలుగు కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోవాలని, అత్యున్నత జీవన ప్రమాణాలను సాధించాలని ఆకాంక్షించారు. 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధన కోసం రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేస్తూ, తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం..
## ప్రధాని మోదీ, అమిత్ షాల శుభాకాంక్షలు

ఢిల్లీ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర ప్రజలకు తెలుగులో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ తన 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో నేతలిద్దరూ ట్విట్టర్ వేదికగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రం సాహసం, సంకల్పం, పోరాట పటిమకు ఒక శక్తిమంతమైన ప్రతీక అని ప్రధాని మోదీ కొనియాడారు. ఇక్కడి ప్రజల సృజనాత్మకత, వ్యాపార నైపుణ్యాలు అద్భుతమైనవని, వికసిత భారత్ కలని సాకారం చేయడంలో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని స్పష్టం చేస్తూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అమిత్ షా సైతం తెలుగులోనే తన సందేశాన్ని పంచుకుంటూ తెలంగాణ విశిష్ట సంస్కృతిని, పారిశ్రామిక నైపుణ్యాన్ని అభినందించారు. దేశ ప్రగతిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని, రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ కీర్తిని మరింత పెంచుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొంటూ ఆయన తన సందేశాన్ని 'జై తెలంగాణ'తో ముగించారు. దేశంలోని ఇద్దరు అగ్రనేతలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు ఇక్కడి ప్రజలకు గౌరవపూర్వకంగా మాతృభాషలోనే శుభాకాంక్షలు తెలపడంపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

## భారత్‌పై కరాచీ కుట్రలు.. దావూద్‌కు ఐఎస్ఐ అండ

అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం పాకిస్థాన్‌లోని కరాచీ నుంచే తన ఉగ్ర కార్యకలాపాలను కొనసాగిస్తున్నాడనే విషయం మరోసారి రుజువైంది. దావూద్ సిండికేట్ నడుపుతున్న ఓ భారీ టెర్రర్ మాడ్యూల్‌ను ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ తాజాగా భగ్నం చేసింది. ఈ కేసులో 8 మందిని అరెస్ట్ చేసి విచారించగా, సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ, ముంబై నగరాల్లో దాడులకు ఈ ముఠా ప్రణాళిక రచించినట్లు పోలీసులు తెలిపారు.

*** ఇప్పటికీ కరాచీలోని క్లిఫ్టన్ రోడ్డులోనే నివాసం**

నిందితుల విచారణలో దావూద్ ఇబ్రహీం ఇప్పటికీ కరాచీలోని క్లిఫ్టన్ రోడ్డులోనే నివసిస్తున్నట్లు స్పష్టమైంది. అతని ముఖ్య అనుచరుడైన ముద్దసర్ హుస్సేన్ సయ్యద్ అలియాస్ మున్నా జింగాడాతో తాము టచ్‌లో ఉన్నామని నిందితులు అంగీకరించారు. ఆపరేషన్ మొత్తం క్లిఫ్టన్ రోడ్డు నుంచే జరగడం దావూద్ అక్కడే ఉన్నాడనడానికి బలమైన ఆధారమని ఓ అధికారి పేర్కొన్నారు. పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐకి ఇది అత్యంత సురక్షితమైన ప్రదేశం కావడంతో దావూద్‌ను అక్కడే ఉంచి రక్షణ కల్పిస్తోందని తేలింది.

*** దావూద్‌కు కరాచీలో మొత్తం ఐదు అడ్రస్‌లు**

దావూద్‌కు కరాచీలో మొత్తం ఐదు అడ్రస్‌లు ఉండగా, అందులో క్లిఫ్టన్‌లోని సౌదీ మసీదు సమీపంలోని ఇల్లే ప్రధాన నివాసమని దర్యాప్తులో వెల్లడైంది. డిఫెన్స్ హౌసింగ్ అథారిటీ, నూర్బాద్ ప్రాంతాల్లో కూడా అతనికి నివాసాలున్నాయి. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత కొద్దికాలం పాటు దావూద్‌ను ఈ ఐదు చిరునామాలకు మార్చినప్పటికీ, పరిస్థితులు చక్కబడ్డాక తిరిగి క్లిఫ్టన్‌లోని తన ప్రధాన నివాసానికి

## తెలంగాణలో న్యాయవాదుల రక్షణ చట్టం
## అమలు ప్రారంభం

హైదరాబాద్: తెలంగాణలో న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పిస్తూ రూపొందించిన 'అడ్వకేట్ల పరిరక్షణ చట్టం 2026' మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తూ అధికారికంగా నోటిఫై చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ జీఓ నెం.41ను జారీ చేసింది. వృత్తిపరమైన విధుల్లో ఉన్న న్యాయవాదులపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో వారి రక్షణ కోసం ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో 'తెలంగాణ అడ్వకేట్ల పరిరక్షణ బిల్లు 2026'ను ఆమోదించింది. గవర్నర్ ఆమోదం పొందిన ఈ చట్టం ఇప్పుడు అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం న్యాయవాదులకు పోలీస్ రక్షణ, తప్పుడు కేసుల నుంచి భద్రత, వేధింపులపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక యంత్రాంగం, బెదిరింపుల నుంచి రక్షణ వంటివి కల్పిస్తారు.

## అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో...

హైదరాబాద్: ''రైతులు, యువత, ఆడబిడ్డల ఆకాంక్షలు నెరవేర్చేందుకు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద వర్గాల సమగ్ర అభివృద్ధికి రెండున్నరేళ్లుగా నిరంతరం శ్రమిస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గన్‌పార్క్‌లో అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం సీఎం పుష్పాంజలి ఘటించారు. అక్కడి నుంచి సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. సీఎస్ కె.రామకృష్ణారావు, డీజీపీ ఆనంద్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ప్రసంగించారు.

**వందేళ్లకు మాస్టర్ ప్లాన్**

''ప్రణాళిక లేని ప్రయాణం గమ్యం చేరదు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మన దశ దిశ ఏమిటో స్పష్టత లేదు. నలుగురు వ్యక్తుల ఆలోచనలే రాష్ట్ర భవిష్యత్ అన్నట్టుగా నాటి పరిస్థితి ఉండేది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. మేధావుల మథనంతో తెలంగాణకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం. ఇది వచ్చే వందేళ్ల పాటు తెలంగాణ గమ్యాన్ని, గమనాన్ని నిర్దేశిస్తుంది. రాష్ట్రాన్ని ప్రపంచానికే గేట్‌వేగా నిలబెట్టే శక్తి తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికకు ఉంది. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. 2047



నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనేది ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ ఆర్థిక వృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

*** 25 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేశాం**

వ్యవసాయం.. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు.. అనుబంధ రంగాల విషయంలో తెలంగాణ నంబర్‌వన్‌గా ఉండాలన్న లక్ష్యంతో.. విజన్ డాక్యుమెంట్‌లో ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. రైతులు కేవలం పంటలు పండించడమే కాకుండా.. వ్యవసాయ ఆధారిత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ఈ ప్రణాళిక ఉంటుంది. రైతులను శ్రీమంతులుగా చేయాలన్నది మా సంకల్పం. తెలంగాణ రైతులు కార్యసాధకులు కావాలంటే.. అప్పులేని పరిస్థితి ఉండాలి. అందుకే ఒకేసారి రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశాం. రూ.20,616 కోట్లు ఖాతాల్లో వేసి.. దాదాపు 25 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేశాం. ఈ రెండున్నరేళ్లలో వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి రూ.1,56,496 కోట్లు ఖర్చు చేశాం. రైతులు దళారుల బారిన పడి మోసపోకూడదని.. పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర చెల్లిస్తోంది. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోయిన చోట.. రైతు నష్టపోకూడదని దాదాపు 10 వేల టన్నుల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ధాన్యం కొనుగోళ్లలో దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణతో పోటీపడే పరిస్థితి లేదు.

**వేగంగా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి**

కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాలు తేల్చి.. ప్రాజెక్టులు పూర్తి చేసే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఈ విషయంలో ఏ వేదికపై అయినా రాజీ లేకుండా, లౌక్యంతో, రాజకీయ విజ్ఞతతో పనిచేస్తాం. పెండింగ్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం పట్టుదలతో పని చేస్తోంది. తెలంగాణకు వర ప్రదాయని ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోసే ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కుంగిపోయింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించే పనులు మొదలు పెట్టాం.

## తెలంగాణలో నేడు.. రేపు భారీ వర్షాలు

హైదరాబాద్: రాష్ట్రంలో బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశాలున్నట్లు పేర్కొంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ రంగు.. మిగిలిన జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది. రేపటిలోగా కేరళ, తమిళనాడులను నైరుతి రుతుపవనాలు తాకే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. మంగళవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలో 7.9 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఈ జిల్లాలోని తల్లాడలో 6, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట 4, దమ్మపేట 3, ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో 1.7 సెం.మీ వర్షం కురిసింది. సూర్యాపేట జిల్లా గరిడేపల్లిలో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో 27 జిల్లాలో 40.244.7 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

## బంగారం రీసైక్లింగ్ ప్రధాని మోదీ పిలుపు

ఢిల్లీ : ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు ఒక కీలక పిలుపునిచ్చారు. కొత్తగా బంగారం దిగుమతి చేసుకునే బదులుగా ఇళ్లలో, దేవాలయాల్లో నిరుపయోగంగా ఉన్న బంగారాన్ని రీసైక్లింగ్ చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ విధానం ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రధాని అభిప్రాయపడ్డారు.

*** ఏటా బిలియన్ల డాలర్లను వెచ్చించి బంగారం దిగుమతి**

భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉన్నప్పటికీ, దేశీయంగా ఉత్పత్తి చాలా స్వల్పం. ఈ కారణంగా ఏటా బిలియన్ల కొద్దీ డాలర్లను వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మన దేశం సుమారు 72.4 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇది ముడి చమురు తర్వాత దేశ దిగుమతి బిల్లులో అతిపెద్దది. బంగారం దిగుమతులకు చెల్లింపులు యూఎస్ డాలర్లలో చేయాల్సి రావడం వల్ల, రూపాయి విలువపై ఒత్తిడి పెరిగి, కరెంట్ అకౌంట్ లోటు విస్తరిస్తోంది.

*** దేశంలోని గృహాలు, దేవాలయాల్లో నిరుపయోగంగా వేల టన్నుల బంగారం**

ఈ సమస్యకు పరిష్కారంగానే ప్రధాని రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారు. అంచనాల ప్రకారం ప్రస్తుతం దేశంలోని గృహాలు, దేవాలయాల్లో దాదాపు 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిరుపయోగంగా ఉంది. ఈ పాత ఆభరణాలు, నాణేలు, మరియు ఇతర బంగారు వస్తువులను కరిగించి, శుద్ధి చేసి, 99.9% స్వచ్ఛమైన బంగారంగా మార్చవచ్చు. ఈ బంగారాన్ని తిరిగి కొత్త ఉత్పత్తుల తయారీకి ఉపయోగించడం వల్ల దిగుమతుల అవసరం తగ్గుతుంది.

*** రీసైక్లింగ్ విధానం ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగకరం**

పరిశ్రమ నిపుణులు సైతం ప్రధాని ప్రతిపాదనను సమర్థిస్తున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ సీఈఓ కీయుర్ షా అంచనా ప్రకారం దేశంలో ఉన్న మొత్తం బంగారంలో కేవలం 1% ఏటా రీసైక్లింగ్‌కు వచ్చినా, మన దిగుమతులు 25 నుంచి 30 శాతం వరకు తగ్గుతాయి. స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ పరిశోధన హెడ్ సంతోష్ మీనా మాట్లాడుతూ, వ్యవస్థీకృత రీసైక్లింగ్ విధానం విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడమే కాకుండా వాణిజ్య లోటును నియంత్రించి, దేశాన్ని ఆత్మనిర్భర్ దిశగా నడిపిస్తుందని వివరించారు. ప్రధాని పిలుపును జ్యువెలరీ సంఘాలు స్వాగతించాయి. పాత బంగారాన్ని మార్చుకునే వారికి తక్కువ తరుగుతో కొత్త డిజైన్లు అందించే కార్యక్రమాలను ఇప్పటికే ప్రారంభించాయి. మరోవైపు బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉండటంతో వివాహాలు, ఉన్నత విద్య వంటి అవసరాల కోసం పాత నగలను మార్చుకోవడం వినియోగదారులకు కూడా లాభదాయకంగా మారింది. మొత్తంమీద దిగుమతి చేసుకునే వినియోగదారుగా కాకుండా, దేశంలో ఉన్న వనరులనే సమర్థంగా వాడుకునే ఆర్థిక వ్యవస్థగా మారాలనేది ఈ పిలుపు వెనుక ఉన్న

## ప్రాంతీయ వాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదం!

హైదరాబాద్: ఉగ్రవాదం కంటే ప్రాంతీయ వాదం హానికరమని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 'ప్రాంతీయవాదం పేరుతో జాతీయ వాదాన్ని బలహీనపరిస్తే జనసేన అంగీకరించదు. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడితే సహించదు.. తెలంగాణ పాకిస్థానా లేదా పాలస్తీనానా... మీ బెదిరింపులకు భయపడాలా.. ఇది నా దేశం.. నేను ఎక్కడైనా అడుగుపెడతా. రాహుల్, ప్రియాంక దక్షిణాదిలో ఎక్కడైనా పోటీ చేయవచ్చా' అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం తొలుత జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో తలపెట్టిన నవ నిర్మాణ సభకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో జూబ్లీహిల్స్‌లోని తన ఇంటి బయట విలేకరుల సమావేశంలో పవన్‌కల్యాణ్ మాట్లాడారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతల విమర్శలకు బదులిచ్చారు. ముందుగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆయన అనంతరం దాదాపు గంటన్నర పాటు మాట్లాడారు.

*** కొందరు నేతలు జనాన్ని రెచ్చగొడుతున్నారు**

''జనసేన ప్రయాణం తెలంగాణలోనే మొదలైంది. ఈ మధ్యకాలంలో ఆంధ్ర, ఆంధ్ర అంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతుంటే



నాకు ఇబ్బందిగా ఉంది. తెలంగాణపై, ఇక్కడి నాయకులపై నాకు విద్వేషం లేదు. ఈ మధ్య కొందరు నాయకులు 'హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావ్? నీకు ఇక్కడేం పని' అని మాట్లాడుతున్నారు. నన్ను బెదిరించడానికి తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా? ఇక్కడ కొంతమంది నాయకులు జనాన్ని రెచ్చగొడుతున్నారు. నాపై దాడులు చేస్తామని బెదిరిస్తున్నారు. దాడి చేయాలనుకుంటే సంతోషంగా రండి. ఇదే నా ఇల్లు. బాంచన్ మీ కాల్మొక్తా అనే వాడిని కాదు. ధైర్యంగా నిలబడతాం.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఇంచార్జీ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జడ్పీ సీఈవో పురుషోత్తం,ఆర్డిఓ క్రిష్ణవేణి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు,తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా అభివృద్ధి పై ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ప్రసంగించారు. రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందచేశారు,అంతకు ముందు కోర్టు సెంటర్లో తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా విద్యా శాఖ, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు,తెలంగాణ సాంస్కృతిక సారథి వారు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి, ఈ వేడుకల్లో మహబూబాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, జిల్లా రెవెన్యూ అధికారి నాగలక్ష్మి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



ప్రజాస్ఫూర్తి , జన్నారం : జన్నారం మండలంలోని తొమ్మిది గుడిసెల పల్లె గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మంగళవారం రోజున సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, టి.జీ పల్లె గ్రామ సర్పంచ్ కుదిరె వెంకట ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఎండలు పెరుగుతున్నాయని, వేడి గాలులు వీస్తున్నాయని కావున ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఏపీవో రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, ఉప సర్పంచ్ విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బసవేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, మహిళా మరియు యువజన సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంటలు ఆర్పబోయి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని వృద్ధుడి సజీవదహనం



ప్రజాస్ఫూర్తి , జన్నారం : పొలానికి అంటిన మంటలు ఆర్పే క్రమంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని వృద్ధుడు సజీవ దహనమైన ఘటన జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రేగుంట రాయపోచం(70) అనే వృద్ధుడు తన పొలానికి నిప్పంటుకుందని తెలిసి మంటల ఆర్పే క్రమంలో ప్రమాదవశాత్తు ఆ మంటలు పడిపోయి సజీవ దహనం అయ్యాడు. అదే గ్రామానికి చెందిన వెంగయ్య అనే వ్యక్తి మృతుడి కుమారుడికి సమాచారం అందించగా,కుమారుడు ప్రదీప్ అక్కడికి వెళ్లి చూసేసరికి ఒళ్ళంతా కాలిపోయి చనిపోయి ఉన్నాడు. పొలానికి అంటుకున్న మంటలను ఆర్పే క్రమంలో,అట్టి మంటల్లో పడిపోయి కాలిపోయి చనిపోయాడని కుమారుడు రేగుంట ప్రదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

# సంక్షోభం నుంచి సంక్షేమం వైపు.. విధ్వంసం నుంచి వికాసం వైపు తెలంగాణ



*** ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): ప్రజలు ఇచ్చిన శక్తి, సామర్థ్యాలతో ప్రజా ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు, విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తోందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. విజన్ 2047 లక్ష్యంగా ప్రణాళికాబద్ధ అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, జిల్లాలో 29,683 మంది రైతులకు రూ.299 కోట్లకుపైగా రుణమాఫీ చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద 1.17 లక్షల మంది రైతులకు రూ.96.63 కోట్లు అందించామని, రైతుబీమా ద్వారా రైతు కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాకు 4,434 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికే 547 ఇళ్లు పూర్తయ్యాయని, రూ.77 కోట్లకుపైగా నిధులు విడుదల చేశామని వివరించారు. మహిళల కోసం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో 1.98 కోట్ల మంది ప్రయాణించి రూ.105 కోట్లకు పైగా ఆదా చేసుకున్నారని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించే పథకం ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. జిల్లాలో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీతో పాటు గృహజ్యోతి పథకం ద్వారా 60 వేలకుపైగా కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. సామాజిక భద్రతా పింఛన్ల కింద 54 వేల మందికి ప్రతి నెలా రూ.13 కోట్లకుపైగా పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ అభివృద్ధికి రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్న ఆయన, ఇటీవల నిర్వహించిన సరస్వతి అంత్య పుష్కరాలను విజయవంతం చేసిన జిల్లా యంత్రాంగం, భక్తులు, మీడియా ప్రతినిధులను అభినందించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, అదనపు కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాస్టర్ మైండ్స్

# తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

*** జిల్లా కలెక్టర్ కె.హరిత**



ప్రజా స్ఫూర్తి, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: విద్యాశాఖ ఆధ్వర్యంలో గత 4 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మాస్టర్ మైండ్స్ గూగుల్ మీట్ ఆన్లైన్ తరగతులను 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మాస్టర్ మైండ్స్ ఆన్లైన్ తరగతుల సమన్వయకర్తలు, జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్, ధర్మపురి వెంకటేశ్వర్లు లతో కలిసి మాస్టర్ మైండ్స్ ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం 4.45 గంటల నుండి నిర్వహిస్తున్న ఆన్లైన్ తరగతులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు. ఈ నెల 11 నుండి ఆన్లైన్ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని, జిల్లాలోని 10వ తరగతి విద్యార్థులు ఈ తరగతులను సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి , జన్నారం : జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బక్కయ్య,ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఉమర్ షరీఫ్,పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ ఉదయ్ కిరణ్,అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ అధికారి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ,పొనకల్ గ్రామ పంచాయతీ లో సర్పంచ్ సుష్మ భూమేష్,జన్నారం గ్రామ పంచాయతీ లో సర్పంచ్ కళావతి నందు నాయక్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు నందు నాయక్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు పూలమాలలు వేసి, మౌనం పాటించి వారి త్యాగాలను స్మరించుకున్నారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**– రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో మంగళవారం ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. తొలుత తెలంగాణ అమరవీరులకు మంత్రి ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జూలూరుపాడు మండలానికి చెందిన కళావతి (జూలూరుపాడు), కేలోత్ బాలూ (సాయిరాం తండా), బడావత్ లలిత (గుండ్లరేవు), చిమట వెంకట నరసమ్మ (సంబునిగూడెం) లకు మంజూరు పత్రాలను అందజేశారు. 478 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.51.06 కోట్ల విలువైన చెక్కులను, వ్యవసాయ యాంత్రికరణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.59.53 లక్షల విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళాప్రదర్శనలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రదర్శన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

*** ఐడీఓసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కలెక్టర్**

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ అంకిత్ ఐడీఓసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

వలిగొండ , ప్రజాస్ఫూర్తి : మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు తాహిసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దశరథ నాయక్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై యుగంధర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అదేవిధంగా రాజకీయ పార్టీల నాయకులు ఉద్యమకారుల పోరం ఉద్యమకారులు జాతీయ జెండాను ఎరవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారులు రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలతో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి ఉపాధి హామీ కూలీలతో కలిసి జరుపుకున్నారు. మంగళవారం భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన సందర్శించి కూలీలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి వారి సమస్యలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మండుతున్న ఎండలను లెక్కచేయకుండా గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్న శ్రమజీవుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కూలీల సంక్షేమం, ఉపాధి భద్రతకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం భూపాలపల్లికి చెందిన ఓ పండ్ల వ్యాపారి అభిమానంతో అందించిన కొబ్బరి బొండాన్ని ఉపాధి పనికి మహిళా కూలీతో వచ్చిన చిన్నారికి స్వయంగా తాగించడం అక్కడి వారిని ఆకట్టుకుంది. మధుసూదనాచారి చూపిన ఆప్యాయతకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిణిగా డి. వసంతి బాధ్యతల స్వీకరణ



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి (డీఈఓ)గా డి. వసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా విధుల్లో చేరిన డి. వసంతిని అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) శంభు ప్రసాద్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం డి.వసంతి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అన్ని చర్యలు చేపడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మన్మధ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కె. యాదగిరి, కృష్ణమాల్, నర్సిరెడ్డి, రవీందర్, రాంబాబు తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎస్ బి, ఇంటెలిజెన్స్ విభాగాలకు చెందిన అధికారులు కూడా పాల్గొని జెండా వందనం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అధికారులు తెలిపారు.

## ఏటీఎం కార్డు మార్చి రూ.27 వేల మోసం..
# నిందితుడికి మూడేళ్ల జైలు

జనగామ, ప్రజాస్ఫూర్తి : ఏటీఎం కార్డు మార్చి ఖాతాదారుడి ఖాతా నుంచి రూ.27 వేల నగదు డ్రా చేసి మోసం చేసిన కేసులో నిందితుడికి జనగామ కోర్టు మూడేళ్ల సాధారణ కారాగార శిక్ష తో పాటు రూ. 2 వేల జరిమానా విధిం చింది. పోలీసుల కథనం ప్రకారం నర్మెట్ట మండలం మచుపహాడ్ గ్రామం లోని సూర్య బండ తండాకు చెందిన భూక్య భాస్కర్ 23 మే 2025 న పట్టణం లోని ఎస్‌బీఐ ఏటీఎం కు డబ్బులు డ్రా చేసేం దుకు వెళ్లాడు. ఈ సమయం లో నింది తుడు ముల్లపూడి వెంకట కోటేశ్వర రావు ఏటీఎం పనిచేయడం లేదంటూ ఫిర్యాదు దారుడి తో మాటలు కలిపి, అతని ఏటీఎం కార్డును తీసుకుని తన కార్డును ఇచ్చి వెళ్లిపోయాడు. అనంత రం ఫిర్యాదు దారుడి ఖాతా నుంచి రూ.27 వేల నగదు డ్రా చేసినట్లు మొబైల్ కు సందేశం రావడం తో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ ఎం.భరత్ నిందితుడి ని అరెస్టు చేసి కోర్టు లో చార్జిషీట్ దాఖ లు చేశారు. కేసును విచారించిన ప్రిన్సి పల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.శశి నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ మూడేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.అనిల్‌కుమార్ వాదనలు విని పించగా, సీ.ఐ పి.సత్య నారాయణ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు నిర్వహించడం జరిగిందన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




వలిగొండ, ప్రజాస్ఫూర్తి : వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డిజిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ గౌడ్, చిలుకూరి సత్తిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్, జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రతిష్టాత్మక 'డాక్టర్ హెచ్.కె. బఖ్రూ' గోల్డ్ మెడల్ అందుకున్న నిహారిక




ప్రజాస్ఫూర్తి, కొమురం భీమ్ ఆసిఫాబాద్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కు చెందిన నిహారిక ప్రతిష్టాత్మక డాక్టర్ హెచ్.కె. బఖ్రూ గోల్డ్ మెడల్ సాధించింది. బాపట్లలోని కేర్ యోగా నేచరోపతి మెడికల్ కాలేజ్ విద్యార్థిని నిహారిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా మొదటి ప్రయత్నంలోనే ఫైనల్ బిఎన్ వై ఎస్ (బిఎన్ వై ఎస్) అత్యధిక మార్కులు సాధించి ఈ అవార్డును అందుకుంది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించిన విశ్వవిద్యాలయ 29వ, 30వ సంయుక్త వార్షిక స్నాతకోత్సవంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన నిహారికతో పాటు మొత్తం 122 మంది ప్రతిభావంతులైన అభ్యర్థులకు డిగ్రీలు, పతకాలను మంగళవారం అందజేశారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన యెల్లెవార్ శ్రీకాంత్ కూతురు నిహారిక అవార్డును అందుకోవడం తో స్థానిక గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం, వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

## తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

* **మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, టిపివొ సోమయ్య, ఆర్ వొ కళ్యాణి, జూనియర్ అసిస్టెంట్ లు గౌసుద్దిన్, యాదగిరి, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బతో చనిపోయిన మీసాల వెంకన్నను ప్రభుత్వం ఆదుకోవాలి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండల మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామపంచాయతీ లో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నటువంటి మీసాల వెంకన్న మంగళవారం వడదెబ్బతో మరణించినందున సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ సిఐటియు మండల అధ్యక్షుడు కొండ సైదులు గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ మీసాల వెంకన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వెంకన్న రోజు మాదిరిగానే గ్రామపంచాయతీ పనులు చేస్తుండగా ఎండ తీవ్రతకి ఇబ్బంది పడి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా అగస్మాత్తుగా మృతి చెందాడని గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ లో సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు అన్ని విధాల ఆదుకోవాలని సిఐటియు నాయకులు కోరారు వడదెబ్బకు చనిపోయిన వెంకన్నకి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ ఇవ్వాలని కోరారు వెంకన్న గ్రామంలో గ్రామపంచాయతీ విధులు బాధ్యతగా వ్యవహరిస్తూ అకస్మాత్తుగా మరణించిన వెంకన్న మరణం బాధాకరమని అన్నారు అనంతరం వెంకన్నకి రెండు నిమిషాలు మనం పాటించి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బచ్చలకూరి శ్రీను, బిల్ కలెక్టర్ అమరారపు రమేష్ ,మల్టీపర్పస్ కార్మికులు అమరారపు శ్రావణ్ కుమార్, రమేష్, కిష్టమ్మ, గావమ్మ, ఉపేందర్, సైదులు, వెంకటరెడ్డి ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సదాచార్ ట్రస్ట్ ఆద్వర్యంలో
# బెలిదె శ్రీనివాసులు కు సన్మానం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బెలిదె శ్రీనివాసులు రాధ దంపతులను సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్త ఆధ్వర్యంలో సదాచార్ ట్రస్ట్ కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు సదాచార్ ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈగ దయాకర్ గుప్తా మాట్లాడుతూ సేవా తత్పరులు, సౌమ్యులు, సమయం, నైపుణ్యత, ఆర్థిక వనరులు కలిగి, ఇప్పటికే సేవారంగంతో పాటు అటు ఆధ్యాత్మిక రంగంలో కూడా సేవలు అందిస్తున్నటువంటి బెలిదె శ్రీనివాసులు ఆర్యవైశ్య సంఘం యొక్క బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య ప్రముఖుల సహకారంతో నిరుపేద ఆర్యవైశ్యులకు సేవలు అందించాలని తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ముందుగా కర్మకాండ భవన నిర్మాణానికి అందరి సహకారంతో ముందడుగు వేయాలని అన్నారు. వివాహం చేసుకునే నిరుపేద ఆర్యవైశ్య వధువుకు తమ వంతు సహాయం చేయాలని అన్నారు. జగన్మాత మన కులదైవం వాసవి మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ బెలిదె శ్రీనివాసులు పై ఉండాలని ఆయన అన్నారు. వాసవి మాతా చేసిన త్యాగాన్ని గుర్తుంచుకొని ధర్మపరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బెలిదె శ్రీనివాసులు తన పదవి కాలంలో సూర్యాపేట చరిత్రలో గుర్తుండే విధంగా ఆర్యవైశ్యులకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సదాచార్ ట్రస్ట్ సభ్యులు మిర్యాల శివకుమార్, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, ఇల్లందుల జగన్, గోపారపు రాజు, ఆర్యవైశ్య నాయకులు ఉప్పల సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, బిక్కుమళ్ల కృష్ణ, కంది బండ ఉమామేశ్వరరావు, గుండా వెంకన్న (సుమన్), డోగుపర్తి ప్రవీణ్, సోమ వెంకటేశ్వర్లు, సోమ ప్రవీణ్, బెలిదె శ్రీనాథ్, కందుకూరి శివశంకర్, కొండ్లె కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు




హుస్నాబాద్ , ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీ క్యాంప్ ఆఫీస్ వద్దకు నడుస్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తెలంగాణ అవతరణ దినోత్సవము రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఉద్యమకారుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వెళితే అడ్డుకోవడం అంటే ఉద్యమకారులను అవమానించేడ మేనని జేఏసీ మండిపడింది.మంత్రి క్యాంపు ఆఫీస్ లో లేనందున ఓ ఎస్ డి కి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటుచేయడాన్ని హుస్నాబాద్ నియోజక వర్గం ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూనే . అయితే ఆ కమిటీ కేవలం రాజకీయ కమిటీ లాగా ఉండడం వల్ల సమగ్రంగా లేదని, అందులో ఉద్యమ సంస్థల ముఖ్యులను మేధావులను చేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జూన్ 2 న పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం ఇవ్వడానికి నియోజక వర్గం లోని ఉద్యమకారులందరూ రాజకీయ పార్టీలకతీతంగా ఉద్యమ సంస్థలు ఉద్యోగ ఉపాధ్యాయ రిటైర్డ్ ఉద్యోగులు విద్యార్థి యువజన, కర్షక కార్మిక జర్నలిస్టుల, వివిధ వృత్తి సంఘాల ఉద్యమకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ హుస్నాబాద్ నియోజక వర్గం కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గం కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ , జేఏసీ కో కన్వీనర్ డ్యాగల సారయ్య , తెలంగాణ జనసభ తెలంగాణ ప్రజాఫ్రంట్ ప్రజాసంఘాల ప్రతినిధులు బిఆర్ఎస్ సిపిఐ పార్టీ ల అంబేద్కర్ సంఘాల ఉద్యమకారులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కాంట్రాక్టర్ల డిమాండ్లను అంగీకరించం: బిల్డర్ల తీర్మానం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : సెంట్రింగ్ కాంట్రాక్టర్లు చేస్తున్న డిమాండ్లను తాము అంగీకరించబోమని కాప్రా, దమ్మాయిగూడ, నాగారం, కీసర, రాంపల్లి ప్రాంతాలకు చెందిన బిల్డర్లు స్పష్టం చేశారు. మంగళవారం పద్మశాలి టౌన్‌షిప్‌లో నిర్వహించిన బిల్డర్ల సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు బిల్డర్లు మాట్లాడుతూ సెంట్రింగ్ కాంట్రాక్టర్లు ఏకపక్షంగా రేట్లు పెంచడం సమంజసం కాదన్నారు. భవన నిర్మాణ రంగం ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, మార్కెట్ మందగమనం కారణంగా లక్షల రూపాయల నష్టాలు చవిచూస్తున్నామని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పనులను నిలిపివేస్తామని హెచ్చరిస్తూ రేట్లు పెంచాలని ఒత్తిడి తేవడం సరైన విధానం కాదన్నారు. హైటెక్ సిటీ, మాదాపూర్ వంటి అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో అమలవుతున్న రేట్లను కాప్రా, దమ్మాయిగూడ, నాగారం, కీసర, రాంపల్లి ప్రాంతాల్లో కూడా అమలు చేయాలని కోరడం వాస్తవ పరిస్థితులకు విరుద్ధమని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల మార్కెట్ పరిస్థితులు, నిర్మాణ వ్యయాలు, అమ్మకాల పరిస్థితులు భిన్నంగా ఉంటాయని తెలిపారు.తమ డిమాండ్లు నెరవేరే వరకు అవసరమైతే తాము కూడా నిర్మాణ పనులను నిలిపివేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. బిల్డర్లందరూ ఐక్యంగా ముందుకు సాగేందుకు సంఘంగా ఏర్పడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. త్వరలో బిల్డర్ల నూతన కమిటీని ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కాప్రా, దమ్మాయిగూడ, నాగారం, కీసర, రాంపల్లి తదితర ప్రాంతాలకు చెందిన సుమారు 300 మంది బిల్డర్లు పాల్గొన్నారు.

## చక్రిపురం చౌరస్తాలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

ప్రజాస్ఫూర్తి, కాప్రా: చక్రిపురం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ట్యాంకు బండ్ పై 100 అడుగుల సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

* **జై గౌడ్ జిల్లా అధ్యక్షులు గుదే వీరన్న గౌడ్**




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : జై గౌడ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జై గౌడ్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేశారు. జై గౌడ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుదే వీరన్న గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 100 అడుగుల సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. గత సంవత్సరం పాపన్న విగ్రహం ఏర్పాటుకు ట్యాంకు బండి మీద భూమి పూజ చేశారు. ఇంతవరకు విగ్రహ ఏర్పాటు చేయలేదు. 2026 ఆగస్టు 18 లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పాపన్న జయంతి ఉత్సవాలు అధికారికంగా ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో జై గౌడ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాప్రా, ఉప్పల్ మున్సిపల్ కార్యాలయాల్లో మంగళవారం నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువులో మునిగి యువకుడి మృతి



హుస్నాబాద్ , ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువులో ఈతకు వెళ్లిన యువకుడు ఈత రాకపోవడంతో మునిగి మృతి చెందాడు. కరీంనగర్ జిల్లా పచ్చనూరు గ్రామానికి చెందిన దాసరపు కార్తీక్ అనే యువకుడు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు మృతుడు హుస్నాబాద్ పట్టణంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి పనుల కోసం హుస్నాబాద్ కు వచ్చినట్లు సమాచారం కాగా మంగళవారం స్నేహితులతో కలిసి చెరువులో దిగగా నీటి లోతు ఎక్కువ ఉండడంతో మునిగిపోయినట్లు సమాచారం .అనంతరం పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికి తీశారు.మృతదేహాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ సంఘటనపై మృతికి సంబంధించిన వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

## ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయని అమరవీరుల త్యాగం మరువలేనిదని ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ నాగభూషణ రావు అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధాన ఇంజనీర్ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఈ యాదగిరి, ఎన్ టి పి ఎ రాజ కుమారి, సీనియర్ అసిస్టెంట్ ఫసియోద్దిన్, ఎఈఈ పాండు, టి ఐ ఎన్ జి ఓ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వాసు ప్రకాశ్, టి ఐ ఎన్ జి ఓ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ లింగోటంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బీమిడి ప్రదీప్ జీ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం జాతియ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ"ను ఆలపించి రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన సోనియా గాంధీని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గ్రామీణాభివృద్ధి, సంక్షేమం, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర రంగాలలో విశేష ప్రగతి సాధించిందన్నారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అన్నారు. గ్రామ ప్రజలందరూ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాతరాజు ధనుంజయ్య, దేవస్థానం చైర్మన్ కుర్నాల వెంకటేష్, వార్డు సభ్యులు బాతరాజు పద్మ పక్కీర్, ఉప్పు వీరేశం, పిట్టల శోభ సధానందం, పల్చం శంకరయ్య, బాతరాజు లింగస్వామి, చెన్నగోని సుశీల వెంకటేశం, తూర్పింటి సుజాత యాదయ్య, చేగూరి లింగస్వామి, రాధారపు సత్తయ్య, గ్రామ కార్యదర్శి ఎన్.కావ్య, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, బాతరాజు నాగయ్య, ఆకుల శంకరయ్య, బాతరాజు యాదయ్య, చెన్నగోని రామస్వామి, మల్లం రాములు, ఆకుల అశోక్, దేవరకొండ లక్ష్మినారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, అధికారులు, యువకులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ శ్రీ వాణి సంబధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ఆవరణంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



భువనగిరి , ప్రజాస్ఫూర్తి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు ఆవరణంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు అనంతరం జాతీయ జెండాను ప్రత్యేక అదనపు జిల్లా న్యాయమూర్తి మిలింద్ కాంబ్లీ ఆవిష్కరించారు కార్యక్రమంలో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్ కార్యదర్శి యాదగిరి న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

* **ఉప్పల్ జోన్ డీసీపీ కె. సురేష్ కుమార్**

ప్రజాస్ఫూర్తి, కాప్రా: రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాల్ గ్రౌండ్‌లో మంగళవారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్"నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ జోన్ డీసీపీ కె. సురేష్ కుమార్, యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబపరంగా , సామాజికంగా కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంతో పాటు ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖతో కలిసి పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి చేపట్టిన "మీ సురక్ష" కార్యక్రమం గురించి కూడా ప్రజలకు వివరించారు. ఇళ్లలో, అపార్ట్‌మెంట్లలో, సంస్థల్లో పనిచేస్తున్న వాచ్‌మెన్‌లు, గృహ సహాయకులు, డ్రైవర్లు మరియు ఇతర సిబ్బంది వివరాలను పోలీస్ శాఖ వద్ద నమోదు చేయించడం ద్వారా నేరాల నియంత్రణ, ప్రజల భద్రత మరియు సురక్షిత వాతావరణం ఏర్పడటానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి కాలనీ, అపార్ట్‌మెంట్ మరియు గృహ యజమానులు




ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ ఏసీపీ వై.వెంకట్ రెడ్డి, కుషాయిగూడ డీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఎన్. సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, సతీష్, విజయ్, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ అధికారులు, కాలనీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చెరువులో మట్టి కట్ట వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

* **చెరువులోకి నీళ్లు రాకుండా 20ఫీట్ల ఎత్తువరకు మట్టితో చదును చేసిన వైనం**
* **చర్యలు తీసుకోవాలని రెవిన్యూ, ఇరిగేషన్ శాఖలకు పాలకవర్గం డిమాండ్**
* **సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చెరువులోకి నీళ్లు వచ్చే మార్గంలో 20ఫీట్ల ఎత్తు వరకు మట్టిని కట్టగా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పాలకవర్గం డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా దేవలమ్మ నాగారం గ్రామంలోని శ్రీ ఆది మహావిష్ణువు దేవాలయాన్ని అనుకొని చెరువు ఉంది. ఆ చెరువులోకి గుట్టల నీళ్ల ద్వారా చేరే మార్గాలు ఉన్నాయి. చెరువులోకి సర్వే నెంబర్లు 379, 380ల భూమి మీదుగా నీరు చేరుతుంది. ఈ క్రమంలో ఆయా సర్వే నెంబర్లలోని వ్యవసాయ భూములను మట్టితో అమాంతం 20ఫీట్లకు పైగా ఎత్తుతో చదును చేశారు. విషయం తెలుసుకున్న గ్రామ పాలకవర్గం మంగళవారం చెరువును సందర్శించారు. చెరువులోకి నీరు వచ్చే మార్గాన్ని పరిశీలించారు. గతంలో చెరువుకు సమానంగా ఉన్న భూమిపై 20ఫీట్ల మీదకు మట్టితో నింపడానికి చూసి ఆశ్చర్యపోయారు. ఇంత ఎత్తులో మట్టిని పోసి చదును చేయడం వల్ల చెరువులోకి నీరు రాదని పాలకవర్గం వాపోయారు. నీరు రాకపోవడంతో, భవిష్యత్తులో చెరువు నిండదని ఆరోపించారు. ఇదేవిధంగా చెరువులోని భూ యజమానులు మట్టిపోసుకుంటే, రాబోయే రోజుల్లో నీటి కష్టాలు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఫీట్ల ఎత్తు వరకు పోసిన మట్టిని తీసివేసి, చెరువులోకి నీరు వచ్చే దారిని గతంలోలాగా యధావిధిగా చేయాలని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చెరువులోకి నీరు రాకుండా మట్టితో 20ఫీట్ల ఎత్తు వరకు కట్టగా చదును చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులోకి నీరు రావడానికి అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ఇదే విధంగా చెరువుకు సంబంధించిన భూ యజమానులు మట్టితో ఇష్టా రీతిగా ఎత్తుకు పెంచుకుంటూ పోతే చెరువు మాయమవుతుందన్నారు. చెరువు భూములో మట్టి కట్టగా పోయడం ఆక్రమించడంతో సమానమని ఆరోపించారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత భూ యజమానులు పోసిన మట్టిని తీసివేయాలని సూచించారు. లేనిచో గ్రామస్తులతో కలిసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చెరువుకు సంబంధించిన భూమిని కాపాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, గట్టు ప్రశాంత్, దోనూరు కిరణ్ కుమార్ రెడ్డి, బొమ్మ అమరావతి, పాక రాములు, బొమ్మ శ్వేత, ఎస్ కే ఫాతిమా, దేశట్ల చైతన్య, సుంకరి శ్రీను, గ్రామ పెద్దలు బొమ్మ మైసయ్య, పెంబల్ల యాదయ్య, పెంబల్ల శ్రీశైలం, బొమ్మ సాలయ్య, గట్టు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వెలిదండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేంద్రబాబు వార్డు సభ్యులు గండు యల్లయ్య, కామళ్ల వెంకటి, మామిడి యల్లమ్మ, గ్రామ పెద్దలు వీసాల వెంకటేశ్వర్లు, చెన్నగాని రాములు, కేశగాని జానకిరాములు, చెన్నగాని జగన్, గండు చిన్న స్వామి, మాశెట్టి రాజీవ్, కామళ్ల ధైర్ణప్ప, మండవ సైదులు, మండవ వీరబాబు, గండు పల్లయ్య, మాశెట్టి కనకయ్య, మహిళా సంఘంల మండల అధ్యక్షులు వంగాల మంజుల , ఆశావర్కర్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళా ప్రతినిధులు, యువకులు , గ్రామస్థులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు

## బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

: **మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్రీయ గీతాన్ని ఆలపించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ తోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైందన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ కు పట్టం కట్టారన్నారు. బీఆర్ఎస్ దశాబ్ద కాలంగా అధికారంలో ఉండి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, టిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, దండు మల్కాపురం సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్, నాయకులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, ఊడుగు మల్లేష్ గౌడ్, చిన్నం బాలరాజు, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, మెట్టు మహేశ్వర్ రెడ్డి, అతహర్ పాషా, తూర్పింటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, సిబ్బంది పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ వేడుకల్లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశా కార్యకర్తలు పాల్గొని మిఠాయిలు పంచుకుంటూ ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

## నూతన డీఈఓ ను సన్మానించిన ట్రస్మా జిల్లా అధ్యక్షులు వెంకటేశం



*భువనగిరి, ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేశం గౌడ్ సమక్షంలో నూతన జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారావు, జిల్లా కార్యదర్శి శ్రీరాములు, వంగూరు పాండు, తుంగతుర్తి రంగారావు, రఘు సురేష్, శ్రీమతిమంజుల, దుర్గ ప్రసాద్, చారి, సురేష్, విజయ్, యాదయ్య, శ్రీమతి అఖిల తదితరులు పాల్గొన్నారు.

## అమరుల బలిదానాలే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ అమరులకు బేతోలు 6వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంజీ, ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాబా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గద్దపాటి సంతోష్, అనపర్తి మదన్, సిరికొండ కృష్ణ, మేడార్పు శీను, దూదికట్ల మధుకర్, ఏర్పుల హుస్సేన్, గూగుల్ సీతారాం, పాల్వాయి రమేష్, పోలేపొంగు సర్వయ్య, పాల్వాయి శ్రీను, రాసాల కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశిష్ట సేవలు అందించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా పతకాలు,సేవా పతకాలను జిల్లా ఎస్పీ అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, , పతక గ్రహీతలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మోదీ రాసిచ్చారు.. పవన్ చదివారు: జగదీశ్ రెడ్డి

హైదరాబాద్: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి స్పందించారు. పవన్ వ్యాఖ్యలు అర్థరహితంగా ఉన్నాయన్నారు. తెలివితక్కువ మాటలు మాట్లాడటం మంచిది కాదన్నారు. కాంగ్రెస్, జనసేన కలిసి నాటకాలాడుతున్నాయన్న ఆయన.. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొని డ్రామాలు ఆడుతున్నారంటూ మండిపడ్డారు. మోదీ రాసిచ్చారు.. పవన్‌కల్యాణ్ చదివారంటూ జగదీశ్ రెడ్డి ఆరోపించారు.



# నూతన మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

**: చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కాసర్ల శ్రీనివాస్ రెడ్డిని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

# కిష్టాపురం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం,కాచన పల్లి పరిధిలో ఉన్న కిష్టాపురం పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్శక రాజు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ బానోత్ సోనీ, షేక్ యూసఫ్, గుగులోత్ భీముడు, ఏప నాగరాజ్, ఏప భద్రయ్య, నునవత్ మాంగీలాల్, స్కూల్ ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఆశ వర్కర్లు, అంగనవాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం బ్రదర్స్ హాస్పిటల్‌పై వైద్య శాఖ తనిఖీలు



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెంలోని పీఎం బ్రదర్స్ హాస్పిటల్‌కు సంబంధించిన అంశాలపై పత్రికల్లో ప్రచురితమైన వార్తల నేపథ్యంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారులు విచారణ చేపట్టారు.జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాందాస్ ఆధ్వర్యంలో మంగళవారం సంబంధిత ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రికల్లో ప్రచురితమైన అంశాలపై సమగ్రంగా విచారణ చేపట్టి వివరాలను సేకరించారు.విచారణకు సంబంధించిన నివేదికను సిద్ధం చేసి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారితో పాటు జిల్లా కలెక్టర్‌కు త్వరలో సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ తనిఖీల కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. హరీష్, డా. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఠాగూర్స్ హై స్కూల్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లో గల ఠాగూర్స్ హై స్కూల్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండారు సాయి కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన అమరవీరుల త్యాగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇకుర్తి నారాయణ రావు, పాఠశాల డైరెక్టర్ బండారు నెహా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాస్ఫూర్తి, జగద్గిరిగుట్ట : జగద్గిరిగుట్ట లోని సంస్కృతి పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాల ఆవరణ ఏర్పాటుచేసిన జాతీయ జెండాను పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీద బాలరాజు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ కోసం చేపట్టిన ఉద్యమాన్ని విద్యార్థులకు వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత ఎందుకోసం ఏర్పడిందని అంశాలు అన్నిటిని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.**







# వాడవాడలా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు లసూచనల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ లోని అన్నీ డివిజన్లు, జీహెచ్ఎంసీ నిజాంపేట్, దుండిగల్, కొంపల్లి సర్కిల్ పరిధి లోని వాడవాడలా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ జెండాతో పాటు గులాబీ జెండాను ఎగురవేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, అభిమానులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# టీవీఆర్ హైస్కూల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




జీడిమెట్ల ప్రజాస్ఫూర్తి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నాయక్ నగర్ లో గల సత్యవాణి హై స్కూల్ అపురూప కాలనీలోని పివిఆర్ మోడల్ స్కూల్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీ విఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి. కోటి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సూర రవి చంద్రారెడ్డి, దీప్తి రెడ్డి , కరెస్పాండెంట్ అరుణ కుమారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# జగద్గిరిగుట్టలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లో బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ , బి.ఆర్.ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షులు *రుద్ర అశోక్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ గీతాన్ని ఆలపించి అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్. మల్లారెడ్డి. మాజీ ఆలయ కమిటీ చైర్మన్. వేణు యాదవ్. పాపిరెడ్డి. విట్టల్. ముదిరాజ్. నరసింహారెడ్డి, తోక యాదగిరి. సాయిలు యాదవ్. మెట్ల శీను . బండ మహేందర్. త్రివేణి. మధు. బసవేశ్వర్. ఎర్ర సైదులు. వెంకటేష్. ప్రకాష్. మల్లాచారి. బ్రహ్మచారి. ముంతాజ్. శ్రీనివాస్. రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్రీయ గీతాన్ని ఆలపించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు సోనియా గాంధీ సహకారం మరువలేనిదన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆనాడు ఎంపీగా చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ప్రజల భాగస్వామ్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సూచనల మేరకు మంగళవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఉద్యమకారులకు నిర్వహించిన “ సత్కార కార్యక్రమంలో” బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉద్యమకారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల వీరోచిత పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని, వారి ఉద్యమ పోరాటాన్ని గౌరవిస్తూ వారికి సత్కార కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.

# గుడ్‌న్యూస్.. 290 పోస్టులకు టీజీపీఎస్సీ నోటిఫికేషన్

హైదరాబాద్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేళ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వివిధ శాఖల్లో 290 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. రోడ్లు భవనాల శాఖలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ సివిల్ ఇంజినీర్, 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, కాలుష్య నియంత్రణ మండలిలో 19 అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు తెలిపింది. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ సివిల్ ఇంజినీర్ పోస్టులకు ఈ నెల 6 నుంచి జులై 13 వరకు; అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ పోస్టులకు ఈ నెల 8 నుంచి జులై 15వరకు; పీసీబీలో అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు జూన్ 10 నుంచి జులై 17వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. పూర్తి నోటిఫికేషన్లను తమ అధికారిక వెబ్‌సైట్‌లో చూడొచ్చని టీజీపీఎస్సీ కార్యదర్శి ఎం.హరిత ఓ ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ ఎమర్జెన్సీ మైండ్‌సెట్‌కు ఇది నిదర్శనం.. రామచందర్‌రావు

హైదరాబాద్: ప్రజాస్వామ్యంలో ఎవరైనా సభలు పెట్టుకోవచ్చని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. జనసేన సభకు హైదరాబాద్‌లో అనుమతి ఇవ్వకపోవడం అప్రజాస్వామిక ధోరణి అన్నారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ మైండ్‌సెట్‌కు ఇది నిదర్శనమని అభివర్ణించారు. “కాంగ్రెస్ నిర్ణయాన్ని ఎన్డీయేగా మేం తప్పుబడుతున్నాం. తెలుగు రాష్ట్రాలు పరస్పర సహకారం, స్నేహభావంతో ముందుకెళ్లాలి. రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు కాకుండా అభివృద్ధి విషయంలో పోటీ ఉండాలి” అని అన్నారు.

# పవన్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం కౌంటర్

హైదరాబాద్: జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. తెలంగాణకు పవన్ రావడానికి ఎలాంటి అభ్యంతరం లేదన్న ఆయన.. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజే ఇలా చేస్తే ఊరుకోబోమన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. పవన్‌కల్యాణ్ ఓ పెయిడ్ ఆర్టిస్ట్ అన్నారు. తన వద్ద డబ్బులు ఉంటే.. పాత్ర ఇచ్చి ఇలా మాట్లాడించవచ్చన్నారు. భాజపా లేదా బీఆర్ఎస్ నుంచి చిట్టీలు వస్తున్నాయా? తెలియదంటూ ఎద్దేవా చేశారు.

**ఆ విషయం మరిచిపోతే ఎలా పవన్?**

నాలుగు నెలల క్రితం పవన్ వచ్చినప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతించింది. ఆ విషయం మరిచిపోయి మాట్లాడితే ఎలా? రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు సభ పెట్టుకోవడం సరికాదు. ఏపీలోనే ఏమీ చేయలేదు.. ఇక్కడ ఏం చేస్తానని మీరే చెప్పారు. భాజపాలో ఎవరో సరిగా మార్గదర్శకత్వం చేయట్లేదు. ఏపీలోనే గెలవలేకపోయారు.. ఇక్కడికి వచ్చి ఏమిటీ రభస?తెలంగాణకు పవన్ రావడానికి ఎలాంటి అభ్యంతరం లేదు.. ఆవిర్భావ దినోత్సవం రోజు ఈ విధంగా చేస్తే ఊరుకోం. ఇక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ఏర్పడింది. ఏపీ ప్రజలను తెలంగాణ ఆహ్వానిస్తుంది. ప్రజాస్వామ్యంలోనే ఉన్నామని చెబుతున్నా. తెలంగాణలో తిరుగుతానని మీరు చెబుతున్నారు.. నటుడివి తిరుగు.. గద్దర్ ఆత్మకు పవన్ క్షమాపణ చెప్పాల్సిందే. తెలంగాణలో ఏపీ ప్రజలకు పని ఏంటని మేం అనట్లేదు. తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు చేయవద్దని కోరుతున్నా” అని పొన్నం అన్నారు.

## సినిమా

# బాలీవుడ్‌కు, టాలీవుడ్‌కు తేడా అదే..! జాన్వీకపూర్ కామెంట్స్



రామ్ చరణ్‌తో కలిసి 'పెద్ది'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి జాన్వీకపూర్. బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రం ప్రచారంలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ.. బాలీవుడ్, టాలీవుడ్‌లలో షూటింగ్ గురించి మాట్లాడారు. టాలీవుడ్‌లో క్రియేటివిటీకి, పని గంటలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని ఆమె ప్రశంసించారు. ''సౌత్ సినిమా సెట్స్‌లో అందరిలో ఒకరకమైన ఆసక్తి ఉంటుంది. అక్కడ కేవలం ఓ ప్రాజెక్ట్ పూర్తి చేయాలనో, డెడ్‌లైన్లను అందుకోవాలనో మాత్రమే పనిచేయరు. సినిమాలోని ప్రతి సీన్ అద్భుతంగా రావాలనే ప్రయత్నిస్తుంటారు. దానికోసం ఎంత సమయమైనా కేటాయిస్తారు. హిందీ సినిమా విషయానికి వస్తే అక్కడ ఎక్సెల్ షీట్లకు (బడ్జెట్, టైమ్‌లైన్స్) ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. అంతా రూల్ ప్రకారం, పక్కా ప్రణాళికతో జరుగుతుంది. కొన్నిసార్లు ఈ అతి జాగ్రత్త వల్ల క్రియేటివిటీ విషయంలో రాజీపడాల్సి వస్తుంది. అయితే, అలా పక్కాగా ఉండటం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి'' అని జాన్వీ అన్నారు. చర్చనీయాంశమైన వర్కింగ్ అవర్స్ గురించి కూడా ఆమె ఇటీవల మాట్లాడిన విషయం తెలిసిందే. ''తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రతిఒక్కరి పని గంటలను గౌరవించే విధానం నాకు బాగా నచ్చింది. కేవలం నటీనటులకే కాదు, టెక్నీషియన్లు అందరికీ సరైన బ్రేక్స్ ఇస్తారు. లంచ్ బ్రేక్ అంటే అందరూ 40 నిమిషాలు తిని, మరో 20 నిమిషాలు నిద్రపోయి మళ్లీ ఫ్రెష్‌గా పనిలోకి వస్తారు.






# వ్యక్తిగత విషయాలపై రూమర్స్ త్రిష స్పందన


తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో నటి త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ వస్తోన్న వార్తలు కొన్ని రోజులుగా సినీ, రాజకీయ రంగాల్లో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. సాధారణంగా తన వ్యక్తిగత విషయాలపై వచ్చే ఇలాంటి వార్తలపై స్పందించని త్రిష (Trisha) పరోక్షంగా స్పందించారు. తన పెంపుడు కుక్క ఫొటోను షేర్ చేసిన ఆమె.. దానికి ఆసక్తికరమైన క్యాప్షన్ పెట్టారు. 'నా వ్యక్తిగత విషయాల్లో తలదూర్చడానికి దీన్ని మాత్రమే అనుమతిస్తాను' అని రాసుకొచ్చారు. నేరుగా ఎవరి పేరు ప్రస్తావించకపోయినప్పటికీ.. తనపై రూమర్స్ క్రియేట్ చేస్తోన్న వారిని ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్ పెట్టారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక మే నెల ప్రారంభంలో పెట్టినట్లు నెలాఖరులోనూ త్రిష పోస్ట్ పెట్టారు. ఈ నెల మొదట్లో.. 'నాకు ఇష్టమైన మంత్ వచ్చేసింది' అని పెట్టిన ఆమె.. తాజాగా 'ఈ ఏడాది మే నెలను తలచుకున్నప్పుడల్లా నా ముఖంపై చిరునవ్వు వస్తూనే ఉంటుంది' అని కొన్ని ఫొటోలు షేర్ చేశారు. దీనికి 'మ్యాజికల్ మే..' అని క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ నెలలోనే త్రిష పుట్టినరోజు ఉండడం, అదే రోజు తన స్నేహితుడు విజయ్ తమిళనాడు ఎన్నికల్లో ఘన విజయం సొంతం చేసుకోవడంతో ఆమె పేరు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయింది. దానితో పాటు ఆమె నటించిన 'కరుప్ప' హిట్‌గా నిలిచి రూ.348 కోట్లకు పైగా వసూళ్లు చేసింది.





# అందంతో ప్రమోషన్ కంగనకు గిరిజ రిప్లై


ఓ పాడ్‌కాస్ట్‌లోని పాల్గొని, సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన మరాఠీ నటి గిరిజా ఓక్. అప్పుడు ఆమె నీలి రంగు చీర ధరించడంతో.. బ్లూ శారీ గర్ల్ అని నెటిజన్లు పేరు పెట్టారు. కొందరు నేషనల్ క్రష్ అని కూడా పిలిచారు. ఆమెకు కంగనా రనౌత్ ఓ విజ్ఞప్తి చేశారు. తన అందంతో సినిమాని ప్రమోట్ చేయాలంటూ చమత్కరించారు. 'భారత్ భాగ్య విధాత' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. గిరిజ వైరల్‌గా మారిన విషయాన్ని హోస్ట్ ప్రస్తావించగా.. 'అవును. ఈ విషయం విన్నాను. ఇంతకీ బ్లూ శారీ స్టోరీ ఏంటి?' అని కంగన అడిగారు. దీనిపై గిరిజ స్పందిస్తూ.. ''అసలు ఆ వీడియో ఎందుకు వైరల్ అయిందో నాకు అర్థం కాలేదు. అందులో నా ప్రతిభకు సంబంధించింది ఏమీ లేదు. ఎక్కువ మంది నా అందం గురించే మాట్లాడారు. నా బ్యూటీ.. నా ఘనత కాదని ఫీలవుతా'' అని తెలిపారు. ''నువ్వు ఈ సినిమాలో నటించినందుకు ఆనందంగా ఉంది. నీ అందంతో మన మూవీని ప్రమోట్ చేయ్'' అని కంగన నవ్వుతూ చెప్పారు. జాతీయ స్థాయిలో గుర్తింపు రావాలంటే ఓ ప్రామాణికత ఉండాలని, సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యే 'నేషనల్ క్రష్' పదానికి అర్థం లేదని గిరిజ అభిప్రాయపడ్డారు. సినిమాల్లో ముద్దు సన్నివేశాల గురించి గిరిజ మాట్లాడిన దృశ్యాలు గతేడాది నవంబరులో చక్కర్లు కొట్టాయి. సినిమాల కన్నా ఈ వైరల్ వీడియోలే ఆమెకు ఎక్కువ క్రేజ్ తెచ్చిపెట్టడం గమనార్హం. 'భారత్ భాగ్య విధాత' విషయానికొస్తే.. కంగన ప్రధాన పాత్రలో దర్శకుడు మనోజ్ తపాడియా తెరకెక్కించారు. గిరిజ, స్మితా తాంబే తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా జూన్ 12న విడుదల కానుంది.







# విజయ్ బాటలో మరో స్టార్!

తమిళనాడులో సినిమా రంగానికి, రాజకీయాలకు దశాబ్దాల కాలంగా విడదీయరాని బంధం ఉంది. ఎంజీఆర్, జయలలిత నుంచి నిన్నటి విజయ్ వరకూ ఎంతోమంది సినీ తారలు రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రులుగా, ప్రజా నాయకులుగా సేవ చేశారు. ఈ నేపథ్యంలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ (Dhanush) కూడా భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందా అనే చర్చ మళ్లీ తెర పైకి వచ్చింది. దీనిపై ఆయన తండ్రి, ప్రముఖ దర్శకుడు కస్తూరి రాజా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి రాజాను ధనుష్ రాజకీయ ఎంట్రీపై ప్రశ్నించగా, ఆయన ఆ అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేమన్నారు. ''రాజకీయాల్లోకి రావాలనుకుంటే ఎవరికైనా ఆ హక్కు ఉంటుంది. భవిష్యత్తులో నా కుమారులు మాత్రమే కాదు, నా మనవళ్లు కూడా ఆ మార్గాన్ని ఎంచుకోవచ్చు'' అని అన్నారు. దీంతో ఆయన సమాధానం ధనుష్ అభిమానుల్లో, రాజకీయ వర్గాల్లో సరికొత్త ఊహాగానాలకు తావిచ్చింది. ఇదే వేదికపై తన కుటుంబ సినీ ప్రయాణాన్ని, పడిన కష్టాలను కస్తూరి రాజా గుర్తుచేసుకున్నారు. ధనుష్ అసలు పేరు వెంకటేష్ ప్రభు అని, సినిమాల్లోకి వచ్చిన తర్వాతే ఆ పేరు మార్చుకున్నాడని తెలిపారు. ''విమానాశ్రయాల్లో లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో మా అబ్బాయిని అందరూ 'ధనుష్‌కె.రాజా' అని పిలుస్తుంటే నాకు ఎంతో గర్వంగా, ఆనందంగా అనిపిస్తుంది'' అని చెప్పారు. ప్రస్తుతం రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో



# ఫేక్ కలెక్షన్ పోస్టర్లకు నో చెప్పిన అర్జున్!



సీనియర్ నటుడు, దర్శకుడు అర్జున్ సర్జా తన నిజాయతీని మరోసారి చాటుకున్నారు. తన తాజా చిత్రం 'సీతా పయనం' కోసం ఫేక్ బాక్సాఫీస్ కలెక్షన్ పోస్టర్లు విడుదల చేయాలన్న ప్రతిపాదనను ఆయన నిక్కచ్చిగా తిరస్కరించారు. అవాస్తవ లెక్కలతో సినిమాకు ప్రచారం కల్పించడం తన నైతిక విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ సంఘటనతో సినీ వర్గాలు, నెటిజన్ల నుంచి యాక్షన్ కింగ్ పై ప్రశంసల వర్షం కురుస్తోంది. వివరాల్లోకి వెళితే, అర్జున్ స్వీయ దర్శకత్వంలో, శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై 'సీతా పయనం' చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాలో ఆయన కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం కాగా, నిరంజన్ సుధీంద్ర హీరోగా నటించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 14న విడుదలైన ఈ ఎమోషనల్ డ్రామాకు ప్రేక్షకుల నుంచి మంచి టాక్ వచ్చినప్పటికీ, వసూళ్లు మాత్రం సాధారణ స్థాయిలోనే నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, ఒక మార్కెటింగ్ ఏజెన్సీ అర్జున్‌ను సంప్రదించి, సినిమా విడుదలైన కేవలం నాలుగు రోజుల్లోనే రూ.4 కోట్లు వసూలు చేసినట్లు ఒక పోస్టర్‌ను విడుదల చేద్దామని సూచించింది. అయితే, ఈ ప్రతిపాదనను అర్జున్ వెంటనే తిరస్కరించారు. వాస్తవ వసూళ్లకు, ప్రచార లెక్కలకు పొంతన ఉండాలని, అబద్ధాలతో కూడిన ప్రచారానికి తాను అంగీకరించనని ఆయన తేల్చి చెప్పారు. ప్రస్తుతం సినీ పరిశ్రమలో ఫేక్ కలెక్షన్ పోస్టర్ల ట్రెండ్ ఎక్కువైందని భావిస్తున్న తరుణంలో, అర్జున్ తీసుకున్న ఈ నిర్ణయం ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సినిమా విజయం కోసం అబద్ధపు ప్రచారాలు చేసే సంస్కృతికి భిన్నంగా, హైప్ కంటే నిజాయతీకే విలువనిచ్చిన అర్జున్‌ను అందరూ అభినందిస్తున్నారు.

# ఏఐ దుర్వినియోగం 29 ఖాతాలపై పోలీసుల కొరడా

- నటి రుక్మిణి వసంత్ ఫేక్ వీడియోల వ్యాప్తిపై పోలీసులకు ఫిర్యాదు
- మొత్తం 29 సోషల్ మీడియా ఖాతాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన బెంగళూరు పోలీసులు
- ఏఐ, డీప్‌ఫేక్ టెక్నాలజీతో తన పరువుకు భంగం కలిగించారని నటి ఆవేదన
- ఈ కేసులో ఐటీ చట్టం, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల కింద విచారణ



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.